జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 15 జూన్ 2026 పేజీలు : 14



2 లో..

## పాల ఉత్పత్తి దారుల సంఘ చైర్మన్ గా కిష్టయ్య



2 లో..

### ఫామ్‌హౌస్ పార్టీలో యువకుడి అనుమానాస్పద మృతి

కొయ్యలగూడెం రిసార్ట్‌లో ఘటన

స్నేహితుల మధ్య ఘర్షణ అనంతరం స్పృహ కోల్పోయిన రాము

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం రెవెన్యూ పరిధిలోని ఆర్వా రిట్రీట్ ఫామ్ రిసార్ట్‌లో జరిగిన వీకెండ్ పార్టీ విషాదకరంగా ముగిసింది.

# హక్కుల ఉద్యమాలకు దిక్సూచి సుబ్బారావు (సార్)



5 లో..

మిర్యాలగూడ, జూన్ 14, ( ప్రజాజ్యోతి ): మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల కోసం జీవితాంతంఅలుపెరుగని పోరాటం చేసిన ప్రముఖ ప్రజాహక్కుల ఉద్యమకారుడు, విద్యావేత్త, సామాజిక చైతన్యవేత్త పొన్నూరి సుబ్బారావు సార్ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితాన్ని ప్రజల సంక్షేమానికి అంకితం చేసి, పేదలు, అణగారిన వర్గాలు, దళితులు, గిరిజనుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయననుకొనియాడారు. మిర్యాలగూడలోని మినీ రవీంద్ర భారతి లో ఆదివారం నిర్వహించిన సుబ్బారావు సంస్మరణ సభ భావోద్వేగ వాతావరణంలోజరిగింది.

### కోదాడలో బీఆర్ఎస్ శ్రేణుల సమరశంఖం

గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతమే లక్ష్యంగా విస్తృతస్థాయి సమావేశం..

ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి పోరాటాలకు నేతల పిలుపు!

పార్టీని పటిష్టం చేయండి బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో నేతల పిలుపు

ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్,బొల్లం మల్లయ్య యాదవ్

2



### ' జనంతో మాట - పల్లె బాట 'తో సమస్యల గుర్తింపు, పరిష్కారం

పల్లె నిద్రతో నేనున్నానంటూ భరోసా

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

4



# పాల ఉత్పత్తి దారుల సంఘ చైర్మన్ గా కిష్టయ్య

**ఆలేరు జూన్ 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో శ్రీ సాయి పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన పాలకవర్గం ఎన్నుకోగా అధ్యక్షులుగా కిష్టయ్య, డైరెక్టర్లుగా సారయ్య, శ్రీహరి, కుమార్ మనమ్మ మల్లారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కిష్టయ్య మాట్లాడుతూ పార్టీ రైతుల పట్ల పాల ఉత్పత్తి కోసం కృషి చేస్తాను అని అన్నారు. ఎల్లప్పుడూ పాడి రైతుల కు అండగా నిలబడి సంఘ ను ముందుకు తీసుకపోతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, సబిత ,నర్సింలు ,చంద్రయ్య ,సురేందర్ ,సంపత్ ,వంశీ ,స్వామి మధు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో బీఆర్ఎస్ శ్రేణుల సమరశంఖం:

**గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతమే లక్ష్యంగా విస్తృతస్థాయి సమావేశం..**

**ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి పోరాటాలకు నేతల పిలుపు!**

**పార్టీని పటిష్టం చేయండి బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో నేతల పిలుపు**

**ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్,బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ టౌన్, జూన్ 14 (ప్రజా జ్యోతి):**

కోదాడ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కీలక సమావేశానికి ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే ఏకైక లక్ష్యంగా ప్రతి గ్రామం మరియు ప్రతి వార్డు స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను కార్యకర్తలు నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పార్టీ తరపున క్షేత్రస్థాయిలో రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రాజకీయ పరిణామాలను నిరంతరం దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ?అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ బహుజనుల అభ్యున్నతి, సామాజిక న్యాయం, మరియు యువత సమగ్ర అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ చేసిన అపారమైన కృషిని గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని కోరారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యంగా



పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నాయకులు ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి కార్యకర్త కనీసం తన పరిధిలో ఎక్కువ మందిని పార్టీ సభ్యులుగా నమోదు చేయించి పార్టీ సంస్థాగత బలాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ ద్వారా యువత, మహిళలు, రైతులు, మరియు కార్మికులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీతో అనుసంధానం కావాలని ఆకాంక్షించారు. ?దీనితో పాటుగా గ్రామ కమిటీల ఏర్పాటు, బూత్ స్థాయిల బలోపేతం, ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో చేపట్టబోయే ఉద్యమాలు, మరియు రాబోయే ఎన్నికల వ్యూహాలపై భారీ బహిరంగ సమావేశంలో సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, పాల్గొన్నారు.

# ఫామ్‌హౌస్ పార్టీలో యువకుడి అనుమానాస్పద మృతి

**కొయ్యలగూడెం రిసార్ట్‌లో ఘటన**

**స్నేహితుల మధ్య ఘర్షణ అనంతరం స్పృహ కోల్పోయిన రాము**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**







**చౌటుప్పల్, జూన్ 14 ( ప్రజా జ్యోతి ):**

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం రెవెన్యూ పరిధిలోని ఆర్వా రిట్రీట్ ఫామ్ రిసార్ట్‌లో జరిగిన వీకెండ్ పార్టీ విషాదకరంగా ముగిసింది. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాండ్ల రాము(27) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందాడు. చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న రాము, తన సహోద్యోగులతో కలిసి వీకెండ్ పార్టీ కోసం రిసార్ట్‌కు వచ్చాడు. పార్టీ సందర్భంగా స్నేహితుల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకున్నట్లు సమాచారం. అనంతరం పరిస్థితి సద్దుమణిగినా, రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో రాము ఒక్కసారిగా స్పృహ కోల్పోయాడు. తోటి స్నేహితులు అతడిని వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుడి తండ్రి గాండ్ల అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, పార్టీలో జరిగిన ఘర్షణకు మృతికి సంబంధం ఉందా? లేదా ఇతర కారణాలున్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందని సీఐ తెలిపారు.

# డాక్టర్ ఎర్ర హరికిషన్ కు బాలికా చైతన్యశ్రీ బిరుదు ప్రదానం

**తుంగతుర్తి అం జూన్14,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత డాక్టర్ ఎర్ర హరికిషన్ సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ ఉషోదయ సాహిత్య సేవా సంస్థ శ్రీకాకుళం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్లైన్ పోటీల్లో పాల్గొనీ బాలిక చైతన్యశ్రీ బిరుదు పొందినట్లు తెలిపారు.ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...బాల కార్మిక దినోత్సవ కవిత పోటీల్లో నిర్వహించిన ఆన్లైన్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు.ఇట్టి పోటీల్లో బాలికే జగతి లో బంగారు భవిత అనే శీర్షికలో చక్కటి సీసా పద్యం రాసినందుకు అభినదిస్తూ నిర్వాహకులు బాలికా చైతన్య శ్రీ బిరుదు ను ప్రదానం చేస్తూ ప్రశంసాపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈయన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు అనేక రచనలు, కవితలు ప్రచురించి ఉత్తమ కవిగా రచయితగా పేరు పొందారు.బిరుదు పొందడం పట్ల ఉపాధ్యాయులు మేధావులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# భక్త మార్కండేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**నాంపల్లి, జూన్ ,14(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆదివారం గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, దేవాలయ మాజీ చైర్మన్ కోట రఘునందన్ మరియు కుల పెద్దల సమక్షంలో దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులుగా నక్క భువనేశ్వర్, అధ్యక్షుడిగా సంగెపు గణేష్, ఉపాధ్యక్షుడిగా పిల్లలమర్రి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంజి సంజీవ్, కోశాధికారిగా తిరందాసు లక్ష్మణ్, కార్యదర్శులుగా కర్నాటి సాంబశివ, రుద్ర వెంకటేశ్వర్లు ,కార్యవర్గ సభ్యులుగా వింజమూరి సురేందర్, గుర్రం మల్లికార్జున్, కర్నాటి మధు, పులిపాటి గణేష్ ఎన్నిక కాగా, గౌరవ సలహాదారులుగా కోట వెంకటయ్య, కోట అయోధ్య, నక్క మురళి నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి గ్రామ పెద్దలు, నక్క చంద్రమౌళి,నక్క రవీందర్, గుర్రం శ్రీరాములు, భరతయ్య,,బిక్షమయ్య, పున్న కోటేశ్వర్, కర్నాటి శ్రీహరి, గుర్రం వెంకటేశ్వర్లు, గణేష్,గోలి కృష్ణ ,సంగెపు లక్ష్మణ్ ,మల్లేష్, పద్మశాలి సంఘ ప్రతినిధులు మరియు యువకులు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# ప్రీ ప్రైమరీ టీచర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం..15 నేడే చివరి తేదీ

## లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కో ఆర్డినేటర్ అనంతుల సతీష్

**కోదాడ టౌన్,జూన్ 14 (ప్రజా జ్యోతి):**

కోదాడలోని లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ ద్వారా ప్రభుత్వ వృత్తి విద్య కోర్సులకు దరఖాస్తులనుఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ అనంతుల సతీష్ తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, యోగా, ల్యాండ్ సర్వేయర్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ అసిస్టెంట్, ఎలక్ట్రీషన్, బ్యూటీషన్, ఆఫీస్ ఆటోమేషన్ తదితర కోర్సులకు 15 నేడే చివరి అవకాశం దరఖాస్తులుస్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయబడతాయని తెలిపారు. ఆసక్తి గల వారు ఎస్ ఎస్ సి మెమో ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని రాగలరు నయా నగర్‌లోని బ్రిలియంట్ స్కూల్ పక్కన ఉన్న లక్ష్య డిస్టెన్స్ అకాడమీని సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9542107771 నంబర్‌ను సంప్రదించవచ్చునీ తెలిపారు.



# రక్తదాతలను సన్మానించిన గుండెపంగు రమేష్

**కోదాడ టౌన్, జూన్ 14 (ప్రజా జ్యోతి):**



కోదాడ, జూన్ 14:ప్రపంచ రక్త దాతలు దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు కోదాడ పట్టణంలోని స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద సూర్యాపేట జిల్లా చిరంజీవి యువత



అధ్యక్షులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో రక్తదానంపై విశేష కృషి చేస్తున్న రక్తదాతలను గుర్తించి వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివేళలా ముందుండి రక్త దానం చేయిస్తూ ఎందరినో ప్రాణాల నుంచి కాపాడుతున్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరి సేవలకు గుర్తించి వారిని కోదాడ పట్టణ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేషయ్య చేతుల మీదుగా వారిని సత్కరించడం జరిగిందని సూర్యాపేట జిల్లా చిరంజీవి యూత్ అధ్యక్షులు రమేష్ తెలిపారు. రక్తదానంలో విశేష సేవలు ఇచ్చిన వారిని సత్కరించిన వారిలో ఎంబిఎం ట్రస్ట్ వ్యవస్థాపకులు మాతంగి సురేష్, స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చారుగుండ్ల రాజశేఖర్, ఏ వన్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు షేక్ నజీర్, కుడుముల రాంబాబు, గుండెపంగు.రవి, షేక్ హుస్సేన్, చిత్తలూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాటం బృందం నాయకురాలు ఐలమ్మ మృతి తీరని లోటు

## తేరియాలలో ఐలమ్మ చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు, కోలాటం కళాకారులు



**ఆలేరు జూన్ 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తేరియాల గ్రామానికి చెందిన కోలాట బృందం నాయకురాలు ఉల్లెంగల ఐలమ్మ మృతి తీరని లోటు అని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ అన్నారు. ఐలమ్మ దశదినకర్మ సందర్భంగా ఆదివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి విప్లవ జోహార్ నడిపించారు. ఈ సందర్భంగా చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కోలాట బృందం నాయకురాలు కళాకారుని ఐలమ్మ, ఆలేరు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఆమె ప్రదర్శించిన కోలాటం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకోవడంతోపాటు మంచి గుర్తింపు పొందిన కళాకారుని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైలారం సత్తయ్య, ఆత్మకూరు ( ఎం ) మండలం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, బాలయ్య, కృష్ణ, మల్లేష్, యాదగిరి, కోలాటం బృందం సభ్యులు రమా, నాగమణి, లక్ష్మి, మనమ్మ, జ్యోతి, రాములమ్మ, లావణ్య, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# మోది పాలనలో భారతదేశం ప్రపంచ దేశాలకే ఆదర్శం

**ఆలేరు జూన్ 14 ప్రజా జ్యోతి**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూపరి పాలనలో అన్ని రంగాలలో భారతదేశం అభివృద్ధి చెంది ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిందని బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని మోడీ ప్రధానిగా 12 సంవత్సరాల పాలన గురించి మేధావులు రైతులు వివిధ రంగాల్లో ఉన్న వారిని కలిసి మోడీ సంక్షేమ పథకాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల భారతదేశం అన్ని రంగాల్లో వెనుకబడి ఉండేదని 2014లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయినా తర్వాత మోడీ ప్రధానిగా దేశంలో నిరుపేద మధ్యతరగతి ప్రజల కోసం దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేశాడని అన్నారు. రైతులు మహిళలు నిరుద్యోగ యువత కు ప్రభుత్వం నుండి ప్రోత్సాహం అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. దేశ రక్షణ భద్రతను పటిష్టం చేశారని తెలిపారు. అనంతరం ఆలేరు పట్టణంలో ఆయన పర్యటించి పలువురు కలిసి మోదీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ కౌన్సిలర్ పాశికంటి సంపత్ జిల్లా కార్యదర్శి కామిటి కారి కృష్ణ , కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు ఎలుగల వెంకటేష్ అంకిరెడ్డి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మాసంపేట రాజు జిల్లా నాయకులు తునికి దశరథ ఐడియా శ్రీనివాస్ శాంతి రెడ్డి ములుగు రాజు తెరాల శంకర్ నరసింహులు పూల హనుమంతు బైరి మహేందర్ గౌడ్ కొరుటూరు మధు శ్యామల శ్రీకాంత్ గిరిబోయిన పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ ఆమోదం లేని 12510 రకం ధాన్యం కొనుగోలు చేయం

## రైతాంగం సహకరించాలి - మిల్లర్స్అసోసియేషన్

**మిర్యాలగూడ,జూన్ 14, ( ప్రజాజ్యోతి ):**



వ్యవసాయ శాఖ ఆమోదం లేని కెఎన్ఎం 12510 రకం వరి వంగడాన్ని ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేయొద్దని, కొనుగోలు చేయలేమని, రైతులు గమనించి సహకరించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ లు తెలిపారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తక్కువ కాలంలో అధిక దిగుబడి వస్తుందని ఆశతో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా రైతులు కొత్తగా వచ్చిన కేఎన్ఎం వరి వంగడాలను సాగు చేస్తున్నారన్నారు. పొట్టిగా అధిక నూకలు ఉన్న ఈ రకం ధాన్యాన్ని ఇతర రకాల ధాన్యంతో కలిపి బాయిల్డ్ చేసినట్లయితే బియ్యంగా మారి అన్నం సరిగా ఉడకడం లేదని, అన్నం గంజి, ముద్దగా మారుతుందన్నారు. ఈ రకం బియ్యంలో వైట్ బెల్ట్ ఎక్కువగా ఉంటుందని, వినియోగదారులు బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ధర తగ్గించి బియ్యం అమ్మినా వినియోగదారులు కొనుగోలు చేయడం లేదన్నారు. రైతులు పండించిన ధాన్యం పంటకు అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీ కూడిన రైస్ మిల్లులు అందుబాటులో ఉన్నాయని కేఎన్ఎం లాంటి ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లు నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణం చేత సూపర్ ఫైన్ రకం కింద బియ్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదని వివరించారు. సూపర్ ఫైన్ రకాలు అయిన జై శ్రీరామ్ , జెఎస్ఆర్, హెచ్ఎంటి, చింట్లు, పూజ వంటి సూపర్ ఫైన్ రకాలకు మంచి ఆదరణ ఉందన్నారు. ఆ రకాల ధాన్యాన్ని రైతులు సాగు చేయాలని రైస్ మిల్లర్లు కోరారు. కేఎన్ఎం 12510 రకం విత్తనాలను ప్రభుత్వం ఇప్పటివరకు సర్టిఫై చేయలేదని రైతులు అర్థం చేసుకొని, వరిసాగు చేయవద్దని కోరారు. బియ్యంగా మార్చి బహిరంగ మార్కెట్లోవిక్రయించాలంటే సూపర్ ఫైన్ రకం బియ్యం కంటే వెయ్యి రూపాయలకు పైగా తక్కువకువిక్రయించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు ప్రభుత్వం గుర్తించిన, వ్యవసాయ శాఖ ఆమోదమున్న జెఎస్ఆర్, జై శ్రీరామ్, హెచ్ఎంటి, చింట్లు, రకం వరి వంగడాలను మాత్రమే సాగు చేసి రైతులు మిల్లర్లకు సహకరించాలన్నారు. వానాకాలం నాణ్యత కలిగిన సూపర్ ఫైన్ రకం వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని రైతులు మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకొని రైస్ మిల్లర్లకు సహకరించాలన్నారు. ఈలోగా కేఎన్ఎం వరి విత్తనాలు కొనుగోలు చేస్తే మార్పిడి చేసుకొని సూపర్ ఫైన్ రకాలైన జైశ్రీరామ్, చింటు, హెచ్ఎంటి, పూజా వరి వంగడాలు సాగు చేయాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా నార్లు పోసే ముందే రైతులకు తెలియజేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితులలో కేఎన్ఎం 12510 రకం వరి సాగు చేయరాదని రైస్ మిల్లర్లు పేర్కొన్నారు. సమావేశంలో రైతు మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షుడు గోళ్ళ రామ శేఖర్, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాము, రైస్ మిల్లర్స్ జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య, మిల్లర్లు రేపాల అంతయ్య, ఇనుగుర్తి మోహన్ రావు, జయిని మురళి, గుడుగుంట్ల గణేష్, గార్లపాటి మధు, గార్లపాటి మట్టపల్లి, గుంటి గోపి, ఇల్లందుల లక్ష్మయ్యలు ఉన్నారు.

# నడిగూడెం సర్పంచ్ ని సన్మానించిన మిత్రులు.



**నడిగూడెం, జూన్ 14, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల నడిగూడెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మిత్రుడు దున్నా శ్రీనివాస్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకున్న పాఠశాలలో చదువుకొని మాకు పరిచయం ఉన్న వ్యక్తి నడిగూడెం సర్పంచ్ గా ఎన్నిక కావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపార ు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని, గ్రామాభివృద్దే ద్యేయంగా పనిచేయాలని వారు కోరారు. గ్రామాభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. సన్మానించిన వారిలో జంపాల శ్రీనివాస్,యం సందీప్ కుమార్,దారా వెంకటేశ్వర్లు,కే శ్రీనివాస్ చారి, గులాం మహమ్మద్ జానీ,మరియమ్మ తదితరులు ఉన్నారు.

# ' జనంతో మాట - పల్లె బాట ' తో సమస్యల గుర్తింపు, పరిష్కారం పల్లె నిద్రతో నేనున్నానంటూ భరోసా

## -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజాజ్యోతి ):**

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల గుర్తింపు, పరిష్కారం ధ్యేయంగా, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) చేపట్టిన వినూత్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం వారం మాడ్గులపల్లి మండలంలోని సీత్యా తండా గ్రామంలో పర్యటించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగాతెలుసుకునేందుకు ఎమ్మెల్యే శనివారం రాత్రి గ్రామస్థులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలు మరియు అభివృద్ధి అంశాలపై చర్చించారు. చేసి ప్రజలతో మమేకమయ్యారు. ఉదయం సంబంధిత శాఖల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రతి వీధిలో తిరుగుతూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి,లబ్ధిదా రులతో మాట్లాడి పనుల పురోగతినితెలుసుకున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమర్పించిన పలు సమస్యలు,అభ్యర్థనలను స్వీకరించిన ఎమ్మెల్యే వాటిని అత్యవసరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ , ఎంపీడీఓ, ఎఈ, పంచాయతీ రాజ్ సెక్రెటరీ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి

## - బిఎస్ పి జిల్లా అధ్యక్షుడు రావులపాటి రవి శంకర్



**హాలియా,జూన్14(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లోని ఫీజుల దోపిడిని అరికట్టి,విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని నల్లగొండ జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు రావులపాటి శంకర్ కోరారు.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం హాలియాలో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రావులపాటి రవి శంకర్ హాజరై మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు యూనిఫామ్ పుస్తకాలు పేరుతో అధిక మొత్తాలు చేసి విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని విమర్శించారు.పేద మధ్యతరగతి తల్లి అధిక భారం తగ్గించేలా విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేకుంటే నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ అబ్దుల్ సోహైల్,జిల్లా నాయకులు బాసి పాక శివ, బొల్లంపల్లి శంకర్,చిన్న శేఖర్, కలకొండ ప్రభాకర్,లింగాల సైదులు, సైదులు పాల్గొన్నారు.

# పటేల్--పట్వారి వ్యవస్థ పునరుద్ధరణను సహించం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో భూమి శిస్తు (భూమి పన్ను) విధానాన్ని తిరిగి అమలు చేయాలనే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ హెచ్చరించారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి సీపీఎం మండల కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కమ్యూనిస్టులు, పేద రైతులు, ప్రజలు కలిసి చేసిన పోరాటాల ఫలితంగానే 1984 జనవరి 6న అప్పటి




ప్రభుత్వం పటేల్--పట్వారి వ్యవస్థను, భూమి శిస్తును రద్దు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పటేల్--పట్వారి వ్యవస్థను పునరుద్ధరించేందుకు కసరత్తు చేస్తోందని, రెవెన్యూ శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలతో రైతుల్లో ఆందోళన నెలకొందని ఆయన పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత భూమి శిస్తు వసూలు చేస్తామని ప్రకటించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల ఉద్యమాలకు దిక్సూచి సుబ్బారావు (సార్)

## ప్రజా హక్కుల పరిరక్షణకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన వ్యక్తి

## మిర్యాలగూడలో ఘనంగా సంస్మరణ సభ



**మిర్యాలగూడ, జూన్ 14, ( ప్రజాజ్యోతి ):**

మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల కోసం జీవితాంతంఅలుపెరుగని పోరాటం చేసిన ప్రముఖ




ప్రజాహక్కుల ఉద్యమకారుడు, విద్యావేత్త, సామాజిక చైతన్యవేత్త పొన్నూరి సుబ్బారావు సార్ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితాన్ని ప్రజల సంక్షేమానికి అంకితం చేసి, పేదలు, అణగారిన వర్గాలు, దళితులు, గిరిజనుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయననుకొనియాడారు. మిర్యాలగూడలోని మినీ రవీంద్ర భారతి లో ఆదివారం నిర్వహించిన సుబ్బారావు సంస్మరణ సభ భావోద్వేగ వాతావరణంలోజరిగింది.

మానవ హక్కుల వేదిక (హెచ్ఆర్ఎఫ్) ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ, ప్రజాసంఘాలు, ఆయన శిష్యులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హెచ్ఆర్ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర నాయకులు గోసుల మోహన్, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జడ్పి మాజీ చైర్మన్ సీడీ రవికుమార్, అరుణోదయ సాంస్కృతిక కళాబృందం అధ్యక్షురాలు బండారు విమలలు ప్రసంగిస్తూ సుబ్బారావు జీవితం ప్రజా ఉద్యమాలకు ఒక ఆదర్శమని పేర్కొన్నారు.

విద్యార్థి దశ నుంచే హేతువాద భావజాలం, మార్క్సిస్టు సిద్ధాంతాలు, పర్యావరణ పరిరక్షణ అంశాల పట్ల ప్రత్యేక ఆసక్తి పెంచుకున్న ఆయన, తన జీవితాన్ని ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితం చేశారని గుర్తు చేశారు. అమరావతిలో జన్మించిన పి.సుబ్బారావు 1956లో మిర్యాలగూడకు వచ్చి ఉపాధ్యాయునిగా తన సేవలను ప్రారంభించారు. అనంతరం లెక్చరర్గా పనిచేస్తూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు కృషి చేశారు. 1982లో పదవీ విరమణ చేసిన తర్వాత కూడా విశ్రాంతి తీసుకోకుండా విద్యాభివృద్ధి కోసం ప్రైవేట్ పాఠశాలను స్థాపించి అనేక మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. చైతన్య సమాఖ్య ద్వారా సామాజిక చైతన్యాన్ని విస్తరించిన ఆయన పౌరహక్కులఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. ప్రజల జీవన హక్కులను ప్రభావితం చేసే ప్రతి సమస్యపై స్పందిస్తూ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ వ్యతిరేక పోరాటం, యురేనియం తవ్వకాల వ్యతిరేక ఉద్యమాల్లో ముందుండి ప్రజల తరఫున పోరాడారని వక్తలు గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాల ఆరోగ్యం, జీవన భద్రత కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు విశేషమని వక్తలు తెలిపారు. సమాజంలో వివక్ష, అణచివేత,అన్యాయాలకు వ్యతిరేకంగా నిరంతరం స్వరం వినిపించారని చెప్పారు. సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. బూటకపు ఎన్కౌంటర్ల వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీయడంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు ఆదర్శప్రాయమని



కొనియాడారు. నిజ నిర్ధారణ కమిటీలను నిర్భయంగా నడిపిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేశారని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం ఒత్తిడులకు లొంగకుండా నిజం కోసం నిలబడిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారనిఅన్నారు. 92 ఏళ్ల వయసులో సుబ్బారావుకన్నుమూసినప్పటికీ, ఆయన ఆలోచనలు, విలువలు, ప్రజా ఉద్యమాలకు అందించిన స్ఫూర్తి తరతరాలకుమార్గదర్శకంగా నిలుస్తాయని వక్తలు అభిప్రాయపడ్డారు. సమాజ మార్పు కోసం నిరంతరం పోరాడిన ఆయన జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుందనిపేర్కొన్నారు.సంస్మరణ సభలో ప్రజలు, మానవ హక్కుల కార్యకర్తలు, మేధావులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పొన్నూరు రమేష్, ఉదయ, కిరణ్మయి, సృజన, అజయ్, నీరజ, మట్టి మనిషి పాండురంగారావు డాక్టర్ ఎం. రామారావు, డాక్టర్ జె.రాజు, చెన్నూరు రంగారావు, డాక్టర్ కృష్ణయ్య, పోస్టల్ రామయ్య, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షురాలు బంద్రు విమల, సీఎంఎస్ రాధా, జూలూరు గౌరీశంకర్, సామాజిక ఉద్యమకారుడు సజయ , అంబటి నాగన్న, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు మొదటి వార్డులో నూతన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, ఎమ్మెసేఫ్ కమిటీలు ఎన్నిక

## మొదటి వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ లకు సన్మానం

## విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకత మాదిగల ఆయుధాలు కావాలి.

## అత్యధిక జనాభా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయికి చేరుకోవాలి.

## జులై 7న మాదిగల ( వీ౹రాా) జెండా పండుగను విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు - ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ



**ఆలేరు జూన్ 14 ప్రజా జ్యోతి**

తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనకబాటుతనానికి గురైన మాదిగ ప్రజలు విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మున్సిపాలిటీ కేంద్రం మెదటి వార్డులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల చైతన్య సమావేశం పుల్లూరి రవి మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆలేరు మున్సిపాలిటీ పరిధి మొదటి వార్డులో నూతన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, ఎమ్మెస్సేఫ్ కమిటీ లను ఎన్నుకోవడం జరిగింది.

అనంతరం ఇటీవల ఆలేరు మున్సిపాలిటీ మొదటి వార్డు జనరల్ స్థానం లో గెలుపొందిన కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ లను ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు రాజీ లేని పోరాటం చేసి ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని అన్నారు . ఎస్సీ వర్గీకరణ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని విద్యా , ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. మాదిగల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరు చదువులకు దూరం కావద్దని అన్ని మార్గాలను ఉపయోగించుకొని ప్రాథమిక విద్యా, మాధ్యమిక విద్య, ఉన్నత విద్యలో ముందుకు సాగాలని అన్నారు. వివిధ కారణాలవల్ల చదువులకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు తక్షణమే బడి బాట పట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ ,సామాజిక ,ఆర్థిక, వ్యాపార , రాజకీయ మొదలగు రంగాల్లో ప్రథమ స్థాయిలోకి చేరుకోవడానికి ఇప్పటినుండి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో తెలంగాణలో అత్యధిక పేదరికం కలిగి ఉన్న కులంగా మాదిగలే ఉన్నారని తేలిందని, అలాగే భూమిలేని వారిలో , ఆస్తులు లేని వారిలో, మరియు రోజువారి కూలి పని చేసుకుంటున్న వారిలో మాదిగలే మొదటి స్థానంలో ఉన్నారని స్పష్టంగా బయటపడిందని అన్నారు. అందువల్ల పేదరికం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యతను తొలగించుకోవడం కోసం, సామాజిక అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా మాదిగ జాతి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. అందులో భాగంగా మందకృష్ణ మాదిగ నడుపుతున్న ప్రతి పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ వసంతంలోకి చేరుకుంటున్న సందర్భంగా జులై 7న మాదిగల జెండా పండుగగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి సంబరాలను అంబరాన్ని అంటే విధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో

ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,

ఆలేరు మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావు మాదిగ,

పాకాల హరీష్ మాదిగ, పుల్లూరి రవి మాదిగ,వి ఎచ్ పియస్ మండల అధ్యక్షులు జాలపు సిద్దా రెడ్డి,బిచ్చల రాము మాదిగ,పాకాల ఉపేందర్ మాదిగ,దండెం సాయిబాబా మాదిగ,బిచ్చల లక్ష్మణ్ మాదిగ,ముక్క స్వామి మాదిగ,పాకాల శివగణేష్ మాదిగ, బిచ్చల యస్వంత్ మాదిగ,పుల్లూరి మనోజ్ మాదిగ,రొడ్డ సాయికిరణ్ మాదిగ,పాకాల హరివర్ధన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# అనేక సమస్యలతో స్వాగతం పలికిన నూతన విద్యా సంవత్సరం

## విద్యార్థులకు సరిపడా, పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ అందించాలి

## – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

**మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజాజ్యోతి ):**

అనేక సమస్యల తోరణాలతో కొత్త విద్యా సంవత్సరం స్వాగతం పలికిందని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఆదివారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం అనేక సమస్యలతో సవాళ్ళ తో విద్యార్థులకు స్వాగతం పలుకుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు కనీసం ఒంటి జత బట్టలు అయినా ఇవ్వలేకుండా నూతన విద్యాసంస్థలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలన్నారు . తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం, విద్యారంగం పైన కనీసం సమీక్ష చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపడం కోసం ప్రభుత్వ పాఠశాలను ఏ విధంగా మూసి వేయలనే ఆలోచనతో ప్రభుత్వ ధోరణి ఉందన్నారు. దేశవ్యాప్తంగా నల్గొండ జిల్లాలో అత్యధికంగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయకుండా,ప్రభుత్వ వసతి గృహాలను సొంత భవనాలుకట్టయించకుండా ఇంటిగ్రేటెడ్ పేరుతో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను,ప్రజలను మోసం చేస్తూ ఎంతో కాలం పబ్బం గడపలేరన్నారు . ఇప్పటికి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పాఠశాలలో 70 శాతం నుంచి పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేవంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేద మధ్యతరగతి విద్యార్థుల సదువుల పట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్న ఆచరణ గడప దాటలేదన్నట్టు ఉందన్నారు. ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వసతులు అభివృద్ధి చేయకుండా 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో కట్టి తెలంగాణలో విద్య వ్యవస్థలో మార్పులు తీసుకొస్తామంటే తెలంగాణ సమాజం నమ్మరన్నారు.తక్షణమే అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలనీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు రెండు జతలు ఇవ్వాలని,పూర్తిస్థాయి పాఠ్య పుస్తకాలను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం వసతి గృహాలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అధికారులతోని ప్రజాప్రతినిధులతో హడావిడి చేసి విద్యాసంవత్సరాలను ప్రారంభించి చేతులు దులుపుకుందామంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరిని కూడా గట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బలమైన విద్యార్థి సమస్యల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు . ప్రభుత్వ పాఠశాలలో పేద మధ్యతరగతి




విద్యార్థులకు స్పందించే బ్రేక్ఫాస్ట్ మధ్యాహ్న భోజనం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కాలేజీలో మధ్యాహ్న భోజనం అందిస్తామన్న రేవంత్ రెడ్డి మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ రవి , శివ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య పూజా విధాన శిక్షణ శిబిరం విజయవంతం






**భూదాన్ పోచంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి)**

ధర్మ జాగరణ సమితి--తెలంగాణ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన నిత్య పూజా విధాన శిక్షణ శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. శిబిరంలో పాల్గొన్న వారికి నిత్య పూజా విధానం, దేవతారాధన, వివిధ పూజల నిర్వహణ, కర్మకాండాలు, ఆచార వ్యవహారాలపై నిపుణులు శిక్షణ అందించారు. గ్రామాలు, పట్టణాల్లో ధార్మిక సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేలా పురోహితులకు ఆచరణాత్మక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలో సనాతన ధర్మ పరిరక్షణకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ధృవపత్రాలు అందజేసి, భవిష్యత్తులో మరిన్ని శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, కృష్ణ కాంత్

**మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజాజ్యోతి ):**









మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా కన్నెబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యక్షులుగా జానకి రామ్ రెడ్డి, వెంకటరత్నం, కోశాధికారిగా అడావత్ చిన్న వెంకన్న, సంయుక్త కార్యదర్శులుగా పులి శ్రీనివాస్ గౌడ్, నామ రత్నకుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గుడపూరి లక్ష్మణ్ అధ్యక్షతన ఘనంగానిర్వహించబడింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మిర్యాలగూడ మండల విద్యాధికారి ధీరావత్ ధర్మానాయక్, సమగ్ర శిక్ష జిల్లా గణాంక అధికారి మాలోత్ బాలాజీ నాయక్ లు వ్యవహరించి ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ నూతన కమిటీబాధ్యతాయుతంగా పనిచేస్తూ, వాకింగ్ ట్రాక్ మరియు ఆట స్థలం (గ్రౌండ్) పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ మునిర్, వడ్డే రాజు, సుధాకర్, నరేందర్ గౌడ్, నాగేశ్వరరావు, మట్టా రెడ్డి, సైదులు, మల్లయ్య, ఇద్దయ్య, మహిళా ప్రతినిధి రాజరాజేశ్వరి, గడగోజు అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన బాధ్యులకు అసోసియేషన్ సభ్యులు,వాకర్స్ అభినందనలు తెలిపారు.

# స్నేహితునికి చేయూత

**ఆలేరు జూన్ 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన గణేష్ కి బ్రెయిన్ హ్యూమర్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా 2003 2004 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న స్నేహితులు వారిని పరిమర్శించే 17వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా తోటి స్నేహితుడు ప్రవీణ్ కుమార్ కు కాలు ప్యాచర్ అవడంతో అతనికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం



అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# సోమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన సుప్రీంకోర్టు జడ్జి నరసింహ



**ఆలేరు జూన్ 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమేశ్వర స్వామి మరియు జైన మందిర్ ఆలయాలను సుప్రీంకోర్టు జడ్జి నరసింహ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి అర్చకులు వేద ఆశీర్వాచనం చేసి స్వామి వారి ఆశీస్సులను ఇప్పించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఏసిపి శ్రీనివాస్ నాయుడు, సీఐ యాలాద్రి, ఆర్ ఐ పూర్ణచందర్రావు. తదితరులు పాల్గొన్నారు



# దేశపాక మల్లయ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు -చింతపల్లి బయన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు

నార్కట్ పల్లి, జూన్ 14 ( ప్రజా జ్యోతి):దేశపాక మల్లయ్య గత ఐదు సంవత్సరాలుగా నార్కెట్ పల్లి బజారు హమాలి వర్కర్ గా పనిచేయుచున్నాడు తన స్వగ్రామం ఎన్నారం రోజువారీగా పనిచేసే తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిఐటియు ఆధ్వర్యంలో నార్కట్ పల్లి బస్ స్టాండ్ సెంటర్ వద్ద పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతు మల్లయ్య మూట మేస్త్రిగా కొనసాగుతూ కార్మికుల ఉద్యమాలలో కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటంలో చురుగ్గా పాల్గొనే వారిని అన్నారు ఆయన మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరూ కలిసి తన కుటుంబ సభ్యులను ఓదార్చి తన మృతః దేహం పై పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమనగంటి ఐలయ్య హమాలీ కార్మికులు మంద గోపాలు,లింగాల వీరయ్య, పాల రమేష్, బందెల లింగస్వామి,శంకరయ్య,ఎల్లయ్య, వెంకన్న, కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా పెరిక కుల సంఘం ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

## కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు

## ప్రతిభను ప్రోత్సహిస్తేనే




### సమాజ ప్రగతి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 14(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం స్థానిక రాకేష్ బి.ఎడ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు (డి వి), విశిష్ట అతిథిగా సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ మిన్నా శివరామకృష్ణ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ప్రతిభావంతులైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. కృషి, పట్టుదలతో చదివితే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారమని, నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. పెరిక కుల కార్పొరేషన్ విధివిధానాలు పూర్తి కాగానే, ఆర్థికంగా వెనుకబడిన కుల విద్యార్థులకు అన్ని విధాలా చేయూత అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కుల సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ మిన్నా శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసరమని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ సమాజంలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారానే సామాజిక ప్రగతి సాధ్యమవుతుందని నొక్కి చెప్పారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో కూడా ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

**నగదు పురస్కారాలు, మెమొంటోల ప్రదానం:**

ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్మీడియట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు సంఘం నాయకులు చేతుల మీదుగా నగదు పురస్కారాలు, మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే పిల్లల విజయాల్లో కీలక పాత్ర పోషించిన తల్లిదండ్రులను కూడా వేదికపై ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిలి వెంకటనారాయణ, జిల్లా సీనియర్ నాయకులు గుండా కృష్ణ, జిల్లా కోశాధికారి యర్రంశెట్టి సైదయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి కీత సుధాకర్, కోకాపేట భవన నిర్మాణ కమిటీ సభ్యులు తిపిరిశెట్టి రాజు, సూర్యాపేట పట్టణ గౌరవాధ్యక్షుడు బందు వీరయ్య పాల్గొన్నారు. అలాగే జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తొగరు మల్లికార్జున్, బొలిశెట్టి మధు, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి శ్రీనివాస్, బెక్కం వెంకటేశ్వర్లు, నెమ్మని నాగేశ్వరరావు, జిల్లా నాయకులు సంధ్యాల వెంకటనారాయణ, సంధ్యాల వినోద్, నెమ్మని వెంకటేశ్వర్లు, ఎర్రంశెట్టి ఉపేందర్, పట్టణ కోశాధికారి సోమిశెట్టి లింగయ్య, జిల్లా కుల సంఘ నాయకులు బాసాని వెంకన్న, రామినేని వర ప్రసాద్, పాయిలి వెంకటేశ్వర్లు, గన్నా ప్రతాప్, చందా మల్లికార్జున్, నిగిడాలా వీరబాబు, అవిరె ఉపేందర్, పోకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ పురస్కారాల మహోత్సవానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి కుల బంధువులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# చెరువు కబ్జాలపై అధికారుల దృష్టి సారించాలి

## - మట్టిపోసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారన్న ఆరోపణ

## - మాదిగ కుల పెద్దలతో కలిసి చెరువు పరిశీలించిన బొమ్మ బిక్షం

**చౌటుప్పల్, జూన్ 14 ( ప్రజా జ్యోతి )**

దేవలమ్మ నాగారం చెరువును ఆక్రమిస్తూ మట్టిపోసి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని నవయుగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొమ్మ బిక్షం డిమాండ్‌చేశారు. ఆదివారం ఆయన మాదిగ కుల పెద్దలతో కలిసి చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏచూరి నరసింహ, వడ్డేపల్లి బుచ్చయ్య మాట్లాడుతూ చెరువు భూములను ఆక్రమించడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోందని



ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అవసరాలకు ఉపయోగపడే చెరువులను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆక్రమణలను అరికట్టి చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ సాలయ్య, పెద్ద బొమ్మ కిష్టయ్య, కుంటి పాపయ్య,కుంటి యాదయ్య,బొమ్మ రాములు, వడ్డేపల్లి శ్రీనివాస్, బొమ్మ లింగస్వామి, కుంటి గణేష్, ఒంటెద్దు నాగరాజు, బొమ్మ మల్లేష్ వడ్డేపల్లి రాజు, పెద్ద బొమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎంసీ రెబల్స్ ఊహించని ట్విస్ట్.. నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీతో విలీనం ప్రకటన

**న్యూఢిల్లీ:**

తృణమూల్ కాంగ్రెస్ (ఒవీజ) పార్టీపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన రెబల్ ఎంపీలు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. సుమారు 20 మంది టీఎంసీ రెంబల్ ఎంపీలు త్రిపురకు చెందిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ తో విలీనమవుతున్నట్టు ప్రకటించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఆదివారంనాడు కలిసి ఈ మేరకు లేఖ అందించారు. అనంతరం తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీతో విలీనం అవుతున్నట్టు ప్రకటించారు. టీఎంసీ రెబల్ గ్రూప్‌నకు సారథ్యం వహించిన కకోలి ఘోష్ దస్తిదార్ మీడియాతో మాట్లాడుతూ, పార్లమెంటులో తాము వేరుగా కూర్చుంటామని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పనిచేస్తామని చెప్పారు.

# మూడు రోజులుగా అంధకారంలో సిరికొండ...





## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై

## గ్రామస్తుల ఆగ్రహం...

కరెంట్ లేక.. నీళ్లు లేక..
నరకయాతన అనుభవిస్తున్న
సిరికొండ గ్రామస్తులు....

మూడు రోజులైనా కరెంటు
రావట్లేదని గ్రామస్తుల ఆవేదన....

పట్టించుకోని అధికారులు....

**మోతె, జూలై 14 (ప్రజా జ్యోతి):**

రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోవడంతో మోతె మండల కేంద్రంలోని ముత్యాలమ్మ బజార్‌తో పాటు సిరికొండ గ్రామంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో మూడు రోజులుగా గ్రామలు అంధకారంలో మగ్గుతుండగా, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామంలో తాగునీటి సరఫరా కూడా దెబ్బతింది. ఫలితంగా గ్రామస్తులు సుమారు 10 కిలోమీటర్ల దూరంలోని సమీప గ్రామాలకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే సెల్‌ఫోన్‌లకు చార్జింగ్ సౌకర్యం లేక అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఫోన్‌లను చార్జ్ చేసుకోవడానికి ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో విషసర్పాలు బయటకు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామమంతా చీకటిమయంగా మారడంతో భయాందోళనల మధ్య కాలం గడుపుతున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణమే మరమ్మతు పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ, ఇంకా వైర్లు బిగించకపోవడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం జరుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఏఈ వివరణ కోరగా నిర్లక్ష్య వైఖరి..!

ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈ శాంతికుమారిని ఫోన్ ద్వారా సంప్రదించి వివరణ కోరగా, “చేయిస్తాం లే.. చేయిస్తాం లే” అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపించారు. అంతేకాకుండా, “పై అధికారులకు ఫిర్యాదు చేసుకున్నా చేసేదేమీ లేదు” అనే విధంగా స్పందించారని గ్రామస్తులు తెలిపారు. అధికారుల ఈ వైఖరిపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.



# బీజేపీ సర్‌తో ఓట్లను తొలగించాలని చూస్తోంది

## బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు జాగ్రత్తగా సర్ లో తమ ఓట్లను నమోదు చేయించాలి

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి,జూన్ 14(ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ,ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,అధ్యక్షతన ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన (సర్ ),పై భువనగిరి నియోజ కవర్గ స్థాయి,బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యేగుంటకండ్ల జగదీష్ రెడ్డి విచ్చేసి బూత్ ఏజెంట్లకు మరియు నాయకు లకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతు బీజేపీ ఇతర పార్టీ లకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు చాలా జాగ్రత్తగా ఉండి తమ పార్టీ కి,చెందిన ఓట్లను సర్ లో నమోదు చేయించి మ్యాపింగ్ చేయించాలని అన్నారు. ఎట్టి పరిస్థితి లో ఓట్లను,అకారణంగా లో ప్రభుత్వం



తొలగించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పట్టణ అధ్యక్ష కార్యదర్శి ఏవి కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఖాజా అజీమోద్దీన్ ఎండీ నాజిమ్ ఎండీ అంజద్ ఎండీ ఇస్మాయిల్ మరియు, ఎండీ అంజద్ జిల్లా నాయకులు,బూత్ లెవల్ పార్టీ ఏజెంట్ లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

